THE EDUCATION STATE

EARLY CHILDHOOD

# స్థిత్యంతరం: పాఠశాల విద్య శుభారంభం కోసం

*Transition Learning and Development Statement* పూరించడంలో కుటుంబాలకు సహాయకరంగా ఉండే మార్గదర్శకాలు

### పాఠశాల విద్యకు సానుకూల ప్రారంభం ఎందుకు ముఖ్యం?

పాఠశాల విద్యకు సానుకూల ప్రారంభమనేది, స్థిత్యంతర కాలంలోనూ మరియు ఆపై కూడా ఉత్తమంగా అభ్యసించేందుకు మరియు ఉత్తమ ఫలితాలను పొందేందుకు ఉపకరిస్తుంది. స్థిత్యంతర దశ ప్రభావవంతంగా మరియు సానుకూలంగా ఉంటే మీ పిల్లల అభ్యాసం మరియు అభివృద్ధి నిరంతరం కొనసాగేలా కూడా తోడ్పడుతుంది. అభ్యాస కొనసాగింపుపై ఎక్కువ శ్రద్ధ చూపారంటే మీ పిల్లల ప్రస్తుత నడవడికకు మరియు వారి భవిష్యత్తుకు ఎంతో మేలు చేకూరుతుంది, అంతేకాకుండా వాళ్లు ఎక్కుడున్నా సురక్షితంగా, భద్రంగా ఉండగలిగేలా నలుగరిలోనూ చక్కగా కలిసిపోగలరు, అన్నీ అర్థం చేసుకుంటూ బుద్ధికుశలతతో వ్యవహరించగలరు మరియు నిత్యకృత్యాలు మొదలైనవి సాఫీగా చేయగలరు. పాఠశాలకు వెళ్లే ప్రారంభ దశ సానుకూలంగా ఉండటం యువతలో లాఘవాన్ని ప్రోత్సహించడంతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది.

### *TRANSITION LEARNING AND DEVELOPMENT STATEMENT* అంటే ఏమిటి?

శైశవ దశ శిక్షణ కేంద్రాలు, పాఠశాలలు, పాఠశాల వేళల తర్వాత పిల్లల శిక్షణ వహించే కేంద్రాలు (OSHC) మరియు కుటుంబం, వీళ్లందరూ కూడా పిల్లల అభ్యాస దశలో మరియు అభ్యున్నతిలో కీలకపాత్ర పోషిస్తారు. సంరక్షణ కేంద్రాలు, పాఠశాలలు మరియు కుటుంబీకుల వద్ద సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉంచేందుకు, ప్రతి ఒక్క పిల్లవాడికీ వారు పాఠశాల విద్యకు వెళ్లబోయే ముందు అతని/ఆమె శైశవ దశ పిల్లల శిక్షణ కేంద్రం నుండి వ్యక్తిగత స్థిత్యంతర అభ్యసన మరియు అభివృద్ధి ప్రకటన (స్థిత్యంతర ప్రకటన) వ్రాయబడుతుంది.

స్థిత్యంతర ప్రకటన శైశవ దశ శిక్షణ కేంద్రాలు మరియు పాఠశాలల మధ్య మీ పిల్లల అభ్యసన, అభివృద్ధి మరియు అభ్యున్నతులను గురించిన సమాచారాన్ని వివరిస్తుంది. స్థిత్యంతర ప్రకటన మీ పిల్లల ఆసక్తులు, నైపుణ్యాలు మరియు సామర్థ్యాల గురించి క్లుప్తంగా వివరిస్తుంది, ఆ వివరాలు సన్నాహక ఉపాధ్యాయులకు మీ పిల్లల అభ్యాస దశలో వాళ్ల వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, నడవడిక మరియు వారి కోసం అనుసరించాల్సిన బోధనా వ్యూహాలు మొదలైనవి గుర్తించి వారి అభ్యున్నతికి పాటుపడటంలో సహాయపడతాయి.

మీ పిల్లలు పాఠశాల విద్యను ప్రారంభించేటప్పుడు, వారి మానసిక పరిణతి అర్థం చేసుకునేందుకు, తదనుగుణంగా మీ పిల్లలకు బోధన చేసేందుకు ఈ స్థిత్యంతర ప్రకటన సహాయపడుతుంది. స్థిత్యంతర ప్రకటనలోని సమాచారం ప్రస్తుత ఉపాధ్యాయులు మీ పిల్లల గురించి అర్థం చేసుకోవడానికి, వారికి తగినట్లుగా బోధనా పద్ధతులను ప్లాన్ చేసుకోవడానికి సహాయపడుతుంది. మీ పిల్లలు OSHCకి పంపేలా ప్లాన్ చేస్తున్న పక్షంలో, స్థిత్యంతర ప్రకటన OSHC కేంద్రాలలోని శిక్షకులకు మీ పిల్లల గురించి అర్థం చేసుకొని, వారితో ఎలా మెలగాలో తెలుసుకోవడంలో ఉపకరిస్తుంది.

స్థిత్యంతర ప్రకటనలో మీ పిల్లల పేర్లు, పుట్టిన రోజు, ఫోటో, మీ పేరు మరియు సంప్రదింపు వివరాలతో కూడిన కొంత వ్యక్తిగత సమాచారం ఉంటుంది. ఇందులో మీ పిల్లలకు బోధన చేసిన ఇతర శైశవ దశ శిక్షకుల పేర్లు మరియు సంప్రదింపు వివరాలు కూడా ఉండవచ్చు.

మీ పిల్లల స్థిత్యంతర ప్రకటనకు అనుగుణంగా వ్యవహరించడం అంటే, పాఠశాల ప్రారంభానికి ముందు, విద్యా సంవత్సరమంతా మీరు మీ పిల్లలతో చేయించిన పాఠశాలకు సంబంధించిన కార్యకలాపాలు.

## స్థిత్యంతర ప్రకటనలోని ఏ భాగాన్ని నేను నింపవలసి ఉంటుంది?

మీ పిల్లల శైశవ దశ శిక్షకులు *1* మరియు *1.1* విభాగాలను పూరిస్తారు.

మీ పిల్లలు ఏదైనా అంగవైకల్యం లేదా ఎదుగుదల లోపాలను కలిగి ఉన్నట్లయితే, వారి శైశవ దశ శిక్షకులు *1.2*వ విభాగాన్ని పూరించవచ్చు. మీ పిల్లలకు సహాయ సహకారాలు అందించిన ఇతర శైశవ దశ శిక్షకులు కూడా ఈ విభాగంలో తమ వంతు పాత్రను పూరించవచ్చు.

విభాగం *2: పిల్లలు* విభాగాన్ని మీ పిల్లలు తమకు బాగా తెలిసిన మరియు సౌకర్యవంతంగా భావించే పెద్దల ఆధ్వర్యంలో పూరించవలసి ఉంటుంది.

విభాగం *3: కుటుంబం* విభాగాన్ని మీరు పూరించవలసి ఉంటుంది. మీ పిల్లల స్థిత్యంతర ప్రకటనలో మీ అభిప్రాయాలను కూడా జోడించడం చాలా ముఖ్యంగా చెప్పవచ్చు. మీకు సహాయం చేసేందుకు ఈ విభాగంలో కొన్ని ప్రశ్నలు ఉంటాయి. ఈ ప్రశ్నలలో కొన్ని లేదా అన్నింటికీ సమాధానాలను తెలియజేయడం ద్వారా, మీరు మీ పిల్లల ప్రస్తుత ఉపాధ్యాయులు మరియు OSHC శిక్షకులు (వర్తించే పక్షంలో) మీ కుటుంబంతో మరియు పిల్లలతో సరియైన మార్గంలో స్పందించి, మీ పిల్లల అభ్యసన మరియు అభివృద్ధికి తోడ్పడగలిగేలా చేసుకోగలరు.

## స్థిత్యంతర ప్రకటనలోని నా భాగాన్ని పూరించిన తర్వాత ఏమి జరుగుతుంది?

మీరు 3వ *విభాగం: కుటుంబం* పూరించిన తర్వాత, ఆ విభాగాన్ని మీ పిల్లల శైశవ దశ శిక్షకులకు అందజేయండి. మీ పిల్లలు 2వ *విభాగం: పిల్లలు* పూరించడంలో మీరు సహాయపడి ఉండినట్లయితే, దానిని కూడా 3వ విభాగంతో పాటు అందజేయండి.

మీ పిల్లల శైశవ దశ శిక్షకులు స్థిత్యంతర ప్రకటనలోని అన్ని విభాగాలను క్రోఢీకరించి, మీకు ఒక సంపూర్ణ కాపీని అందజేస్తారు.

మీ పిల్లల శైశవ దశ శిక్షకులు ఈ పూరింపబడిన స్థిత్యంతర ప్రకటన కాపీలను, మీ పిల్లల పాఠశాల మరియు OSHC కేంద్రాలకు (వర్తించే పక్షంలో) కూడా అందజేయగలరు.

మీ పిల్లలు ఏ పాఠశాలకు హాజరు కాబోతున్నారని మీరు ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితులలో, మీ పిల్లల శైశవ దశ శిక్షకులు మీకు స్థిత్యంతర ప్రకటనకు సంబంధించిన మరో కాపీని కూడా అందజేస్తారు తద్వారా మీరు మీ పిల్లలను పంపబోయే పాఠశాలలో ఆ కాపీని మీరే అందజేయగలరు.

మీరు సేవా కేంద్రానికి 3వ *విభాగం: కుటుంబం* అందజేయనట్లయితే, అప్పుడు మీ పిల్లల శైశవ దశ శిక్షకులు తను పూరించిన విభాగాలను మీ పిల్లల పాఠశాల మరియు OSHC కేంద్రానికి (వర్తించే పక్షంలో) అందజేసి, వాటి ప్రకటన కాపీలను మీకు కూడా అందజేయగలరు.

ఈ సమాచారాన్ని పంచుకోవడం వలన స్థిత్యంతరం విజయవంతమైందని, పాఠశాలలలో ఇప్పటి వరకు జరిపిన పరిశోధనలు మరియు అభిప్రాయ సేకరణలు తెలియజేస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ, మీ పిల్లల పాఠశాలతో మీ పిల్లల గురించిన ఎటువంటి సమాచారాన్ని పంచుకోకూడదని మీరు నిర్ణయించుకున్నట్లయితే, దయచేసి ఆ విషయం గురించి మీ పిల్లల శైశవ దశ శిక్షకులతో చర్చించండి.

## మరిన్ని వివరాల కోసం

EARLY CHILDHOOD

దయచేసి www.education.vic.gov.au/transitiontoschool

సందర్శించండి

ఈ పత్రం వివిధ భాషలలోకి అనువదించబడ్డాయి. వాటి లింక్‌లు

ఇక్కడ అందించబడ్డాయి

www.education.vic.gov.au/transitiontoschool.